ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక - 81 | శనివారం 20 డిసెంబర్ 2025 | పేజీలు -8 వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...
బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715





## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి
# నిధులు ఇవ్వండీ..!

- ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం చంద్రబాబు..
- పలువురు కేంద్రమంత్రులతో భేటి
- పోలవరం నిధుల విడుదలకు పాటిల్‌కు వినతి..
- ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని విన్నపం..
- వివిధ పథకాలతో చేయూత ఇవ్వాలని నిర్మలమ్మకు వినతి..

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19 :**

ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. తొలుత కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమై పోలవరం సహా రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు, వివిధ పథకాలకు నిధుల విడుదలపై ఆయన చర్చించారు. ప్రత్యేకించి విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, పెండింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత కీలక అంశమని.. రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలను (మిగతా 2లో)

# జగన్‌పై అభిమానం



- జగన్ జన్మదినం సందర్భంగా కువైట్‌లో రక్తదానం..
- ప్రపంచమంతటా జగనన్న జన్మదిన వేడుకలంటున్న వైసీపీ శ్రేణులు..
- వైసీపీ ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అభినందనలు..
- కార్యక్రమంలో పాల్గొన్న శ్రీసత్యసాయి జిల్లా నాయకులు టి.డి.కిట్టురెడ్డి

**కువైట్, డిసెంబర్ 19 :**

ఆడా.. ఈడా కాదు.. మా జగనన్నకు ప్రపంచమంతా అభిమానులున్నారని ప్రపంచంలోని అన్ని దేశాల్లో మా జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతాయని అంటున్నారు వైసీపీ శ్రేణులు. కేవలం జన్మదిన వేడుకలు మాత్రమే కాదు. మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అభిమానులు విదేశాల్లో ఆయన జన్మదినం సందర్భంగా రక్తదానాలు చేస్తూ మానవత్వం చాటుకుంటున్నారంటున్నారు వైసీపీ నాయకులు. ఈనేపథ్యంలో కువైట్ దేశంలో జగన్ జన్మదినం సదర్భంగా ఆయన అభిమానులైన వంద మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ముందస్తుగా వైయస్ జగన్ మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడకి చేరుకున్న వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి రక్తదానం చేసిన అభిమానులతో కలసి మాట్లాడారు. జగనన్న పుట్టినరోజున కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడంకన్నా మరొకరి ప్రాణాలు నిలిపే రక్తదానం చేయడం గౌరవంగా భావిస్తున్నామని కువైట్‌లోని జగన్ అభిమానులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ జగనన్నపై అభిమానం వున్న వారు ప్రపంచ వ్యాప్తంగా వున్నారన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి జగనన్న గారి సంతకంతో సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ అందజేసి, వారి సేవను గౌరవించడం జరిగిందని తెలిపారు. ఇది సేవ చేసే వారికి (మిగతా 2లో)

# మావోఇస్టుల లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిన 41 మంది నక్సల్స్..
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి..
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు..
- సిఎం రేవంత్‌రెడ్డి పిలుపు తో లొంగిపోయామన్న నక్సల్స్..



**హైదరాబాద్, డిసెంబర్ 19 :**

నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ /కంపెనీ స్థాయికమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, (మిగతా 2లో)

# జగన్‌కు అన్నీ ఎదురుదెబ్బలే

- రాష్ట్ర అభివృద్ధితో జగన్ కుట్రలు భగ్నం..
- పిపిపి విధానంపై కోటి సంతకాల పేర డ్రామా..
- ఢిల్లీ స్థాయిలో పీపిపి విధానంపై అధ్యయనం చేయాలని ఎంపీలకు చంద్రబాబు సూచన..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19 :**

రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్ కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైకాపాకు దొరికింది. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదు. కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారు. కానీ.. అది కూడా ఫెయిల్ అయ్యింది. దిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం దిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు (మిగతా 2లో)

## విశాఖ బ్రాండ్
# ఇమేజ్‌కు దెబ్బ

- నేతల భూకబ్జాలతో పరువు పోతోంది..
- చర్యలు తీసుకోకుంటే పెట్టుబడులు వెనక్కే..
- ఇన్వెస్టర్లకు భయపెడుతున్న కబ్జాల పరిణామాలు..
- ఎమ్మెల్యేలను కట్టడి చేయడంలో చర్యలు ఏవీ..
- మాజీమంత్రి, వైకాపా నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలు...



**విశాఖపట్నం, డిసెంబర్ 19 :**

అధికార పార్టీ నేతల భూకబ్జాలతో విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందని కూటమి సర్కార్‌పై మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుడివాడ అమర్నాథ్ విమర్శలకు దిగారు.. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్‌కు తీవ్ర భంగం కలుగుతోందన్న విమర్శలు ఊపందుకుంటున్నాయి. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో ఎమ్మెల్యేలు, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు భూకబ్జాలు, భూ వివాదాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఈ పరిణామాలు పెట్టుబడుల కోసం ముందుకొచ్చే ఇన్వెస్టర్లను భయపెడుతున్నాయని అన్నారు. రాజకీయ వర్గాలు, పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అమర్నాథ్ అన్నారు. ప్రత్యేకంగా భూ వివాదాలు, సివిల్ సెటిల్‌మెంట్ల విషయంలో ఎమ్మెల్యేల జోక్యం పెరుగుతుండటంతో పాలనా యంత్రాంగం చేతకాని స్థితిలో పడిపోయిందన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని (మిగతా 2లో)

## మానవ ప్రమేయం లేకుండా
# పరకామణి లెక్కింపు

- ఏఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం..
- హుండీ సీలింగ్, రవాణా లెక్కింపులోని భద్రతా చర్యలపై నివేదికలివ్వాలి..
- టిటిడికి హైకోర్టు కీలక ఆదేశాలు..



**అమరావతి, డిసెంబర్ 19 :**

తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాల ను అరికట్టేందుకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానుల లెక్కింపు ప్రక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను (మిగతా 2లో)

## ఉద్యోగ నియామకాల్లో
# పారదర్శకత

- సమస్యలపై వేగంగా స్పందించి చర్యలు తీసుకోవాలి..
- వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం..
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము



**హైదరాబాద్, డిసెంబర్ 19 :**

ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర (మిగతా 2లో)

# లొంగిపోయిన నక్సల్



(మొదటి పేజి (తరువాయి)

నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు
తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలిన్లట్లైంది.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిధులివ్వండి



(మొదటి పేజి (తరువాయి)

దృష్టిలోఉంచుకుని కేంద్రం సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులపై కేంద్ర–రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని.. దీనికి సంబంధించిన కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.
అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం సమావేశమయ్యారు. పూర్వోదయ, సాస్కీ పథకాల ద్వారా ఏపీకి చేయూత ఇవ్వాలని కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వచ్చే బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం–నల్లమల సాగర్ ప్రాజెక్టుకు చేయూత అందించాలని కోరారు. సీఎం వెంట కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఏపీ మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్, ఫిషింగ్ హార్బర్లకు కేంద్ర సాయంపై సోనోవాల్‌తో చర్చించారు. దేశంలో నౌకాశ్రయాలు, నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా షిప్‌బిల్డింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సీఎం విన్నవించారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫేజ్–1లో చేపట్టిన నాలుగు ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదల కోసం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామని సీఎం వివరించారు. ఫేజ్–1లో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లను రూ.1361.49 కోట్లతో చేపట్టామని తెలిపారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని సీఎం వివరించారు. మిగిలిన మూడు హార్బర్లకు కేంద్ర సాయం ఇంకా అందలేదని గుర్తుచేశారు. ఫేజ్–1 పూర్తి కోసం ఇంకా రూ.440.91 కోట్లు అవసరం ఉందన్నారు. ప్రకాశం జిల్లా ఓడరేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద రూ.590.91 కోట్లు కేంద్రం నుంచి సహాయంగా అందాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజుపట్నంలో నేషనల్ మెగా షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జల రవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమాశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ఆయన తీసుకువెళ్లారు. దుగరాజపట్నంలో నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్ అండ్ షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు కోసం తాము పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత

(మొదటి పేజి (తరువాయి)

కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి




రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# జగన్‌పై అభిమానం



(మొదటి పేజి (తరువాయి)

ప్రోత్సాహంగా, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జగనన్న పాలనలో సేవ, మానవత్వం, ప్రజల పట్ల బాధ్యతే ప్రధాన లక్ష్యమని, అదే ఆలోచనతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడిందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలోగల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఎలియాస్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలి రెడ్డి, కో–కన్వీనర్లు, అడ్వైజర్లు, కమిటీ సభ్యులు కీలకంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, ఇది సమాజానికి ఎంతో అవసరమైన సేవ అని, ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి ప్రేరణగా నిలుస్తాయని ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. జగనన్న పుట్టినరోజు వేడుకలు ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా, నిరంతర సేవా ఉద్యమంగా కొనసాగాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆలూరు సాంబశివారెడ్డితో పాటు పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా , నల్లమాడ వాసి అయిన టిడి క్రిష్ణసుమన్‌రెడ్డి (కిట్టూరెడ్డి) మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిపై విదేశాల్లో వున్న ఏపీ ప్రజలకు ఎనలేని అభిమానం వుందన్నారు. జగన్ అంటే ప్రాణం ఇవ్వడానికైనా తాము సిద్ధమేనని వారు చూపే అభిమానం వెలకట్టలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ జగన్ 2.0కోసం ఎదురు చూస్తున్నామని చెప్పడం గమనార్హమన్నారు. కువైట్‌లో తమ ప్రియతమ నాయకుడి అభిమానుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం తనకెంతో ఆనందంగా వుందన్నారు. వైసీపీ అన్నా, జగన్ అన్నా తమకెంతో అభిమానం అంటూ రక్తదానానికి ముందుకు రావడం చాలా హర్షణీయమని కిట్టూరెడ్డి వివరించారు.

# సంస్థాగత నిర్మాణం చేబట్టాలి



**తాడేపల్లి, డిసెంబర్ 19 :**


35 రోజుల పాటు వైఎస్సార్సీపీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టాలని పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. శుక్ర వారం వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణం, కమిటీల నియామకాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ కమిటీలు పూర్తవ్వాలన్నారు. అప్పుడు పార్టీకి 16 నుంచి 18 లక్షల సైన్యం రెడీ అవుతుందన్నారు. కమిటీల నిర్మాణం పూర్తికాగానే ఐడీ కార్డులు ఇస్తామన్నారు. కమిటీలలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉత్సాహంగా పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యకర్తల కష్టంతోనే కోటి సంతకాల ఉద్యమం సక్సెస్ అయింది' అని స్పష్టం చేశారు. సంస్థాగత నిర్మాణ కార్యక్రమంపై పలు జిల్లాల నుంచి హాజరైన జిల్లాల ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యక్షులు, ఇతర నేతలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ తమకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగ కరంగా వుందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటులో అన్ని వర్గాలకు ప్రాధాన్యతనివ్వడంతో పాటు పార్టీ కోసం చురుగ్గా పనిచేసే వారిని ఎంపిక చేయాల్సి వుంది. వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్ మోహన్‌రెడ్డి 2.0కై సమిష్టిగా పార్టీ శ్రేణులు శ్రమించాలి. శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్టీ స్థితి గతుల గురించి పార్టీ పెద్దలతో మాట్లాడి మరింత బలోపేతం చేసేందుకు మావంతు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులుకేశవ, ఇతర జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యనిర్వాహక కార్యదర్శితో

# చంద్రబాబునాయుడు భేటీ

### యువనేత సారథ్యంలో బిజెపి ఎదగాలని ఆకాంక్ష

### అభినందనలు తెలియచేసిన సిఎం చంద్రబాబు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19 :**

భాజపా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను దిల్లీలో కలిసి అభినందించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో అందరం కలిసికట్టుగా పని చేశాం, ఇకపై కూడా అలాగే నిలబడతాం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నబీన్‌ను కలసి అభినందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయన యువకుడు, ఉత్సాహవంతుడు. వరుసగా ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇది దేశానికి కూడా చాలా కీలకమైన సమయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ బ్రాండ్‌ను ప్రపంచమంతటా గుర్తింపు పొందే స్థాయికి తీసుకువచ్చారు. రైట్ టైమ్, రైట్ లీడర్, రైట్ డెసిషన్.. అది నరేంద్ర మోదీ. అలాంటి పార్టీకి ఈరోజు నబీన్ కీలక బాధ్యతలు స్వీకరించడం ఎంతో శుభప్రదం అన్నారు. వారి నాయకత్వంలో దేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షిస్తూ, మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానని చంద్రబాబు తెలిపారు. బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ఆ పార్టీ మరింత అభివృద్ధి చెందాలని సీఎం ఆకాక్షించారు. బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుందని ఆకాంక్షిస్తూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను' అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

# జగన్‌కు అన్నీ ఎదురుదెబ్బలే

(మొదటి పేజి (తరువాయి)

పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరముందని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కూటమి ఎంపీలతోనూ సీఎం సమావేశమయ్యారు. కూటమి ఎంపీలకు ఏపీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కువ ఎదురుదెబ్బలే తగులుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంకా బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# విశాఖ బ్రాండ్ ఇమేజ్‌కు దెబ్బ

(మొదటి పేజి (తరువాయి)

ఆరోపించారు. కలెక్టర్లు, ఎస్పీలను పిలిపించి క్లాస్ పీకడం వల్ల ప్రయోజనం ఉండదని, అసలు సమస్యకు మూలమైన ఎమ్మెల్యేలపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. సామంత రాజుల్లా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి వస్తుందని అన్నారు. విశాఖను అంతర్జాతీయ పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యానికి ఈ భూ కబ్జాలు, అక్రమ జోక్యాలు పెద్ద అడ్డంకిగా మారుతున్నాయని గుడివాడ విమర్శించారు .. పెట్టుబడులు పెట్టాలనుకునే ఇన్వెస్టర్లు భూ భద్రత, చట్టపరమైన స్థిరత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తూ వెనకడుగు వేస్తున్నారనే సమాచారం కూడా బయటకు వస్తోందన్నారు.. ఈ నేపథ్యంలో ముందుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.. ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి వ్యవహరించేలా కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడే విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకోవడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

# పరకామణి లెక్కింపు

(మొదటి పేజి (తరువాయి)

వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పు

**అమరావతి, డిసెంబర్ 19 :**

ఏపీలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఫిబ్రవరి 23 నుంచి జరగాల్సిన ఈ పరీక్షల షెడ్యూల్‌లో బోర్డు అధికారులు పలు మార్పులు చేసి సవరించిన టైం టేబుల్‌ని శుక్రవారం విడుదల చేశారు. హోలీ, రంజాన్ పండుగల నేపథ్యంలో మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండ్ ఇయర్ మ్యాథమెటిక్స్ పేపర్– 2ఏ, సివిక్స్ పేపర్ –2 పరీక్షలను మార్చి 4వ తేదీకి; మార్చి 20న జరగాల్సిన ప్రథమ ఇంటర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ 1, లాజిక్ పేపర్ 1 పరీక్షలను మార్చి 21కి రీషెడ్యూల్ చేశారు. మిగతా పరీక్షలన్నీ షెడ్యూల్ ప్రకారం యథాతథంగా జరుగుతాయని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు.. ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు గతంలో అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఇది తాత్కాలిమైన షెడ్యూలేనని, పర్వదినాల నేపథ్యంలో మార్పులు ఉండొచ్చని కూడా ప్రకటించారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 2026 సెలవుల జాబితాలో మార్చి 3న హోలీ, 20న రంజాన్ ఉండటంతో అందుకనుగుణంగా ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు చేసి రివైజ్డ్ టైం టేబుల్‌ని విడుదల చేశారు.

# కేంద్ర హోంమంత్రితో చంద్రబాబునాయుడు భేటీ

## పలు అంశాలపై చర్చలు



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 19 :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు బేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చిందని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సైతం వీరు ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం క్రెడాయ్ నేషనల్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఎకనామిక్ టైమ్స్ సంస్థ ఆయనకు పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీలు.. సీఎం చంద్రబాబును ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు పలువురు కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలవుతూ.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి రామకృష్ణ

## 22న నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు పి రామకృష..**

**ఆత్మకూరు, డిసెంబర్ 19:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్, మిషన్ అజీవిక గ్రామీణ్ " కొత్త బిల్లు తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామకృష ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, వి బి-జి-రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదు. వేతనాలు పెరుగుదల, పనిదినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం 240 రూపాయలకి తగ్గించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందన్నారు. చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. అందువల్ల రానురాను పని అనే గ్యారెంటీ అనేది తీసివేస్తారేమో నన్న అనుమానం ఉందన్నారు. రాష్ట్రాల మీద భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే, ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయలు సగటు వేతనం కాకుండా, 240 రూపాయలు సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా, ప్రజలు, మేధావులు, పౌర సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వఛ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందిందన్నారు. గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చే ముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంత ృత్వ ధోరణి కనపరిచారన్నారు. ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనపడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మా దగ్గర డబ్బులు లేవని బీద అరుపులు అరుస్తున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎలా భరిస్తారన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉపాధి హామీకి బడ్జెట్ రు.10 వేల కోట్లు అవసరం ఉంటుందన్నారు. అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం వేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదయోగ్యము కాదు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగస్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రలను వ్యతిరేకించలన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజవర్గ కార్యదర్శి ఎం రమేష్, నియోజకవర్గం సహాయ కార్యదర్శి, ఎన్ రామక ృష?, మండల కార్యదర్శి బండారు శివ, గోపాల్ నాయక్, సరస్వతి, ఎల్లమ్మ, లక్ష్మి, లలితమ్మ, లక్ష్మీదేవి, గోవిందు, హనుమన్న, క ృష?మూర్తి, నాగరాజు, నాయక్, తులసి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## 2025 ఉపాధి హామీ బిల్లుకు వ్యతిరేకంగా సిపిఎం నేతల ధర్నా

**గుత్తి , డిసెంబర్ 19:**

ఎంపీడీవో కార్యాలయం ముందు శుక్రవారం గుత్తి మండల సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన 2005 ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కి జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాలని గుత్తి సిపిఎం మండల కార్యదర్శి వి నిర్మల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం మల్లేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ గత 2 దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు పేదలకు ఆత్మస్వర్ధాన్ని ఇస్తూ ఆర్థిక సోలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామ్య బంధనాల నుంచి స్వతంత్రను కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2005 రద్దుచేసి ఆ స్థానంలో వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ మరియు ఆధివిక మిషన్ గ్రామ బిల్లు 2025 నీ గుత్తి సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. కావున కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు విషయంలో పునరాలోచించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉపాధి హామీ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక.. కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున. డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు . ఉన్నూరమ్మ. జయమ్మ.. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు




ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి

**మృతుని కుటుంబానికి టిడిపి నేత జింకల సంజీవ ఆర్థిక సహాయం**

**పామిడి, డిసెంబర్ 19:**

స్థానిక నారాయణస్వామి వీధికి చెందిన బోయ లింగన్న కుమారుడు బోయ మసూద్ (48) ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఎద్దులపల్లిరోడ్డులోని డాక్టర్ రామిరెడ్డి గృహం వెనుక చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలిలావున్నాయి. బోయ మసూద్ వేకువజామున కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్ళి ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయాడు. ఇది గమనించి సమీప ప్రాంతం వారంతా బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడన్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం బోయ మసూద్ మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

విషయం తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ప్రభుత్వాసుపత్రిలోని పోస్టుమార్టం గదిలో బోయ మసూద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు టిడిపి క్లష్టర్ ఇంచార్జ్ జింకల సంజీవకుమార్ మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బోయ మసూద్ వ ృతి చెందటం బాధాకరం అంటూ గుమ్మనూరు కుటుంబంతో పాటు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. టిడిపి 8వ వార్డు ఇంచార్జ్ కత్రిమల వెంకటేష్ చౌదరీ, నాయకులు సోమశేఖర్, కరూరు శివశంకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న టిడిపి నేత జింకల సంజీవకుమార్

## పంపనూరు ఆలయం అభివృద్ధికి సహకరించండి

**మంత్రి ఆనంను కలిసిన పంపనూరు ఆలయ పాలకమండలి సభ్యులు.. శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ..**

**ఆత్మకూరు, డిసెంబర్ 19:**

ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి సభ్యులు, శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మతో కలిసి విజయవాడలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని శుక్రవారం కలిశారు. దేవాలయం అభివృద్ధికి సహకరించమని విజ్ఞప్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. దేవాలయం పునర్నిర్మాణం కోసం రు.14.50 కోట్లతో అంచనాలు తయారు చేయించామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో కలిసి పాలకమండలి సభ్యులు దేవాదాయ శాఖ మంత్రి ద ృష్టికి ఆలయ పునర్ నిర్మాణ విషయం తీసుకువెళ్లామన్నారు. రాప్తాడు మండలం పండమేటి వెంకటరమణ స్వామి దేవస్థానం అభివృద్ధికి సుమారు రూ. 3 కోట్ల నుంచి రూ. 6 కోట్ల నిధులు మంజూరు గురించి ఎమ్మెల్యే పరిటాల సునీత దేవాదాయ శాఖ మంత్రికి వివరించారు.(శ్రీదేవి, భూదేవి దేవాలయాలు నిర్మాణం, ఫ్లోరింగ్, మండపం నిర్మాణానికి). ఆత్మకూరు మండలం, పంపనూరు దేవస్థానం అభివృద్ధి పనులకు సుమారు రు.14 కోట్ల వరకు నిధులు మంజూరు, రాప్తాడు మార్కెట్ యార్డ్ కోసం స్థలం, అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి టమోటా మార్కెట్ యార్డ్ కోసం స్థలం కేటాయించడం గురించి విజ్ఞప్తి చేశారన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాలలో భజన మందిరాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్టు ద్వారా సహకరించమని విజ్ఞప్తి చేశారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. స్థానికంగా ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి దాతలను ఆహ్వానించి వారి సహకారం కూడా తీసుకొని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి క ృషి చేయవలసిందిగా మంత్రి సూచించారన్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ కే.రామచంద్ర మోహన్, ఎస్ఈ శేఖర్, సూపరింటెండెంట్ విజయ శేఖర్ రెడ్డిని కలిసి ఆలయ నిర్మాణ ప్రతిపాదనలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత, పంపనూరు ఆలయ అధ్యక్షులు గుట్టూరు వేణుగోపాల్ రెడ్డి, ఈవో బి. బాబు పాలకమండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



విజయవాడలో దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం పాలకమండలి సభ్యులు




మంత్రికి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చిత్రపటం అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, ఈవో, పాలకమండలి సభ్యులు . పంపనూరు దేవాలయ పునర్నిర్మాణ ప్లాన్ పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

## గుత్తిలో రజకులకు దోబీఘాట్లు నిర్మించండి

**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు..**

**తాడిపత్రి, డిసెంబర్ 19:**

గుత్తి నియోజకవర్గంలో నివసిస్తున్న రజకులకు దోబీఘాట్లు నిర్మించాలని శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంను రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు కోరారు. కర్నూలు జిల్లా ఆలూరు గ్రామంలోని శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం నివాసంలో శుక్రవారం రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ గుత్తిలో నివసిస్తున్న రజకులు దోబీఘాట్లు లేకపోవడంతో గుత్తి పట్టణానికి దూర ప్రాంతానికి వెళ్లి బట్టలు ఉతకడానికి వెళ్తున్నారని, వారు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ధోబిఘాట్ సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దృష్టికి తీసుకెళ్ళారు. కూటమి ప్రభుత్వం ఆదరణ పథకం మేరకు రజక కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజక ఆకాంక్ష సభలు గురించి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి వివరించారు. రజక ఆకాంక్ష సభల ద్వారా రజకులకు కూటమి ప్రభుత్వం రజకులకు సమస్యల పరిష్కారం దిశగా వెళ్తున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వానికి రజకుల ఆదరణ మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. దీనికి గుమ్మనూరు జయరాం రజకుల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం రజకుల వెన్నంటే ఉంటుందని, తొందరలో ఆదరణ పథకం-3 కింద రజకులకు చేయూత నిస్తుందని, వాటిని అందరూ ఉపయోగించు కోవాలని కోరారు. రజకుల కోసం ఎప్పుడూ తోడుగా ఉంటానని, అలాగే గుత్తిలో ధోబి ఘాట్ సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రజక కార్పొరేషన్ చైర్పర్సన్ సావిత్రమ్మతో ఫోన్ ద్వారా మాట్లాడి, రజకుల సమస్యలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్వయంగా తెలుసుకొని, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, గుత్తి నియోజకవర్గ రజక సంఘ నాయకులు హరి, రమేష్, రామాంజనేయులు, పెద్ద వెంకటేష్, నాగేంద్ర, సుంకప్ప రజక మహిళామూర్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కలిసిన రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్నగారి రామాంజనేయులు




ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## అవధూత శ్రీ ఎర్రితాత స్వామి దేవాలయంలో అమావాస్య పూజలు

**భక్తులకు అన్నదాన వితరణ...**

**బెళుగుప్ప, డిసెంబర్ 19:**

బెళుగుప్ప శాంతిదామంలో కొలువైన అవధూత శ్రీ ఎర్రితాత స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రత్యేక అమావాస్య పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి నిర్వహించిన పల్లకి సేవలు భక్తులు పాల్గొన్నారు. పూజలు అనంతరం భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అన్నదాన వితరణ చేశారు..



అవధూత శ్రీ హరిత ఆలయంలో అమావాస్య పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

## పోలియో రహిత భవిష్యత్తు అందించడమే లక్ష్యం

**పల్స్ పోలియోపై ర్యాలీ ..**

**పామిడి, డిసెంబర్ 19:**

ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో రహిత భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ఆదివారం జరుగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ, అనుబంధ శాఖలు విజయవంతం చేయాలని ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ టిసి ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకూ విద్యార్థులతో కలిసి శుక్రవారం ర్యాలీ చేపట్టిన పీహెచ్సీ ఆరోగ్య సిబ్బంది మానవహారాన్ని నిర్వహించారు. పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్లలోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈకార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఉదయార్క్, ఎంఈఓ జయానాయక్, సూపర్వైజర్లు శ్రీరాంరెడ్డి, సుధాకర్, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీఎస్ లు, హెల్త్ అసిస్టెంట్స్, ఉపాధ్యయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సుధాకర్



అంబేద్కర్ సర్కిల్లో మానవహారం చేపట్టిన దృశ్యం



పేకాటరాయుళ్ల వివరాలు తెలుపుతున్న ఎస్ఐ గౌస్

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**తాడిపత్రి, డిసెంబర్ 19:**

తాడిపత్రి పట్టణంలోని నందలపాడు ఓపెన్ ఏరియాలో మంగపత్తా పేకాట జూదం ఆడుతున్న పేకాట రాయుళ్లు అరెస్ట్ చేశామని పట్టణ సబ్-ఇన్స్పెక్టర్ గౌస్ తెలిపారు. మంగపత్తా ఆడుతున్నారనే సమాచారంతో రావడంతో సిబ్బందితో దాడి చేసి ప్రతాప్ రెడ్డి, కుమార స్వామి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నిర్మలానంద రెడ్డిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.17,840 నగదు, 5 సెల్ ఫోన్స్ సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేశామని పట్టణ ఎస్ఐ గౌస్ తెలిపారు.



పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఆజాద్ చంద్రశేఖర్

## పంపనూరు ఆలయాన్ని సందర్శించిన సంయుక్త కమిషనర్ ఆజాద్

**ఆత్మకూరు, డిసెంబర్ 19:**

దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ అనంతపురం జిల్లాలోని పలు దేవాలయాలను సందర్శించారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం, కొండపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణాన్ని పరిసరాలను పరిశీలించారు. ఆలయ సిబ్బంది సంయుక్త కమిషనర్కు సహకరించి వారు అడిగిన విషయాలకు వివరాలు అందజేశారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి. డాక్టర్. ఎస్. నిర్మలమురళి

## జ్ఞాపకశక్తితో మెరుగైన ఫలితాలు


**అనంతపురం రూరల్, డిసెంబర్ 19:**

విద్యార్థినులు అనవసరమైన ఆలోచనలు చేయకుండా చదువుపట్ల ఆసక్తి, జ్ఞాపకశక్తి పెంచుకోవడంతో మెరుగైన ఫలితాలు వస్తాయని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ శ్రీమతి. డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నారు. శుక్రవారం అనంతపురంలోని ఆదిమూర్తినగర్ గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు చదువు పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ చదువులో రాణించాలంటే నిత్యం పుస్తక పఠనం చేయాలన్నారు. చదువుకున్న దానిని అర్థం చేసుకోవాలన్నారు. మహిళలు, విద్యార్థులు అంటే సమాజంలో ఒక విలువ ఉందని, ఈ విలువను కాపాడుకోవడానికి బాధ్యతగా ఉండాలన్నారు. ఒకరిని చూసి మరొకరు అలా ఉండాలనుకోవడం లేనిపోని అనర్థాలకు దారితీస్తుందన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. మనకు సహాయం చేసిన గురువులను, జన్మనిచ్చిన తల్లిదండ్రులను, మంచి మిత్రులను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలిపారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని చదువులో రాణించాలని సూచించారు. మంచి నడవడికతోనే భవిష్యత్తు ఆనందదాయకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వసతి గృహం సంక్షేమ అధికారిణి వై. మాధవీలత, తదితరులు పాల్గొన్నారు.

## రేపు బెళుగుప్పలో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవం

**బెళుగుప్ప డిసెంబర్ 19:**

బెళుగుప్పలో కురబల ఆరాధ్యదైవం, సాహితీవేత్త సంగీత విద్వాంసులు శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ కనకదాస జయంతి ఉత్సవ కమిటీ పేర్కొంది. ఆదివారం ఉదయం శ్రీ భక్త కనకదాస విగ్రహమునకు పూజ మరియు గొరవయ్యలకు పాలు పోయుట సాయంత్రం కోలాహలంగా సాంప్రదాయ డోలు వాయిద్యములతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ కనకదాస జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. కావున కురుబ కుల బాంధవులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని వారు కోరారు.





ఎస్ఎమ్డి ఇస్మాయిల్‌ను సన్మానిస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు బైక్ భాస్కర్ రెడ్డి

## ఎస్ఎమ్డి ఇస్మాయిల్‌కు శుభాకాంక్షలు

**జిల్లా ఉపాధ్యక్షుడు బైక్ భాస్కర్ రెడ్డి..**

**తనకల్లు, డిసెంబర్ 19:**
వైఎస్ఆర్సిపిలో అత్యున్నత పదవి పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా నియమితులైన కదిరి నియోజకవర్గ వైసీపీ మాజీ సమన్వయకర్త ఎస్ఎమ్డి ఇస్మాయిల్‌ని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు బైకా భాస్కర్ రెడ్డి. కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, తనకల్లు మండలం దిగువతోట్లపల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి, తనకల్లు మండల నాయకులు రామ్ దేశాయ్ , బాబు నాయుడు, తనకల్లు మండల యువ నాయకులు ప్రవీణ్ , చిన్న, జెసిబి రమణ, భాస్కర్ నాయుడు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పార్టీ అభివృద్ధికి శ్రమిస్తా..

**నల్లమాడ మండల బిజెపి అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి..**

**నల్లమాడ, డిసెంబర్ 19:**
నల్లమాడ మండలంలో బిజెపి అభివృద్ధికి తన వంతుగా శ్రమిస్తానని నూతనంగా ఎంపికైన మండల కన్వీనర్ పి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ గురువారం రోజున బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ తనను మండల కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించారన్నారు. 15 సంవత్సరాలుగా బిజెపిలో పని చేస్తున్నానని, తనను గుర్తించి మండల కన్వీనర్ బాధ్యతలు జిల్లా అధ్యక్షుడితో పాటు సీనియర్ నాయకులు సోమగుట్ట విష?వర్ధన్ రెడ్డి, బూదిలి సుదర్శన్ తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్న పథకాల గురించి క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో బిజెపిపై గౌరవం ఏర్పడే విధంగా శ్రమిస్తామన్నారు. గతంలోని మండల బిజెపి నాయకులను కలుపుకొని ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ బిజెపి అభివృద్ధికి కృషి చేస్తామని వివరించారు.





జక్రియ సాబ్ కుటుంబీకులను పరామర్శిస్తున్న రఘువీరా

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జక్రియ సాబ్ మృతి

**కుటుంబసభ్యులను పరామర్శించిన సిడబ్ల్యుసి మెంబర్ ఎన్ రఘువీరారెడ్డి..**

**అగళి, డిసెంబర్ 19 :**
అగళి మండలం ఆర్ జి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిక్రియా సాబ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిడబ్ల్యుసి మెంబర్ ఎన్ రఘువీరారెడ్డి మృతిని స్వగృహానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రఘువీరారెడ్డి వెంట స్థానిక సర్పంచ్ సన్నమ్మ రంగయ్య,మాజీ సర్పంచ్ వన్నేష్ గౌడ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం రాజ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకేష్, సీనియర్ నాయకులు నరసేగౌడ.మారుతి, నరసప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంఇఓ మోహన్‌ను కలిసిన టిడిపి నాయకులు

**రొళ్ల, డిసెంబర్ 19 :**
స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టిన ఎంఇఓ -1 మోహన్‌ను మండల పార్టీ అధ్యక్షులు జికె ఈరన్న, రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ రామకృష్ణ కలిశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన మోహన్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధి మెరుగు పడేలా చూడాలని కోరారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందన్నారు. వాటిని సమర్థవంతంగా అమలు చేసి మండలాన్ని టాప్‌లో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎంఇఓ మోహన్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి

**సీడీపీఓ నాగమల్లేశ్వరి ..**

**రొళ్ల, డిసెంబర్ 19 :**
బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఎం. రాయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలని, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలని 18 సంవత్సరముల లోపు ఆడపిల్లలకు వివాహం చేసినట్లయితే వారిలో శారీరక ఎదుగుదల నిలిచిపోవడమే కాక, వెంటనే గర్భవతి అయితే పుట్టే పిల్లలు అంగవికలత్వంతో పుట్టడం జరుగుతుందని కానుపు సమయంలో తల్లి బిడ్డ మరణానికి దారితీస్తుందనే విషయాలను తెలియజేసారు. ఆర్థికంగాను కుటుంబ పరంగాను ఎన్నో కుటుంబాలు అవగాహన లోపంతో విడిపోతున్నారన్నారు. ఆడపిల్ల ముఖ్యంగా విద్యపై శ్రద్ధ వహించి తాను ఒక స్థాయిలో నిలబడే విధంగా ప్రయత్నం చేయాలని, కావున ఈ విషయంపై జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు కూడా ఆడపిల్లలు తమ చదువు పట్ల భరోసా కల్పించి వారు బాగా చదువుకోవాలనే విషయాలను తెలియజేశారు. బాల్యవివాహాల వల్ల నష్టాలు బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత అనే విషయాలు అన్నింటిపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగానే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి బాల్యవివాహాలు జరిపినట్లయితే అమలయ్యే సెక్షన్ల గురించి అందులో ఎవరెవరు బాధ్యులు అవుతారు అనే అన్ని విషయాలపై వీడియోస్ ప్లే చేసి చూపించారు. బాలవివాహాలపై బాలబాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ఎమ్. రాయపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరనాథ్ రెడ్డి,ఉపాధ్యాయిని హేమవతి, ఐసిడిఎస్ సిడిపిఓ ఎం. నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ లీలావతి అంగన్వాడి కార్యకర్తలు, మహాదేవి, కమలమ్మ పాల్గొన్నారు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ నాగమల్లేశ్వరి, సూపర్వైజర్ లీలావతి

## జగన్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

**జడ్పీటీసీ అనంతరాజు..**
**మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి..**





**రొళ్ల,డిసెంబర్ 19:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను రొళ్ల మండలకేంద్రంలో రేపు (ఆదివారం)ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జడ్పీటీసీ అనంతరాజు మండల పార్టీ కన్వీనర్ నరసింహారెడ్డి తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి పంచాయతీలో ఉదయం 10 గంటలకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించుకొని 11గంటలకు మండలకేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం దగ్గరకు చేరుకోవాలని తెలిపారు.ఈముఖ్యమైన కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్పతో పాటు ముఖ్య నాయకులు హాజరవుతారని కావున రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ మండల నాయకులు,కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్లు,ఎంపీటీసీలు, పార్టీ పెద్దలు,నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు,వివిధ అనుబంధ కమిటీ సభ్యులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,ప్రతి ఒక్కరూ తప్పక హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకోవాలి

**అగళి, డిసెంబర్ 19:**
అగళికి చెందిన రంగనాథ్ నకిలీ సర్టిఫికెట్లు పెట్టి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం పొందాడని అతనిపై చర్యలు తీసుకోవాలని ఏపీడి శివానంద నాయక్, ఎంపీడీవో గంగాధర్‌కు ఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం వినతి పత్రం అందించారు. , కూలీలకు ఉపాధి కల్పించకుండా యంత్రాలతో పనిచేయించి బిల్లులు చేసుకుంటున్నాడని సత్యసాయి జిల్లా పిడి విజయేంద్ర ప్రసాద్‌కు అగళి గ్రామానికి చెందిన నాగేంద్ర ఫిర్యాదు చేశాడు. దీనిపై పిడి మడకశిర ఏపీడి శివానంద నాయక్‌ను విచారణ చేపట్టాలని ఆదేశించారు. దీంతో శుక్రవారం ఏపీడి శివానంద నాయక్, ఎంపీడీవో గంగాధర్ గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లి విచారణ చేపట్టారు. గ్రామంలో 600 కుటుంబాలు ఎస్సీ కాలనీ ఉన్నాయని పనులు కల్పించలేదని సూచించారు.అనంతరం గ్రామంలో పర్యటించి విచారించారు.ఈ విషయాన్ని పిడికి నివేదిక సమర్పిస్తామని వారు తెలిపారు. ఏ పీ డి వెంట ఎంపీడీవో గంగాధర్, ఏపీవో మంజునాథ్, ఉపాధి సిబ్బంది ఉన్నారు.



ఏపీడి శివానంద్ నాయక్, ఎంపీడీవో గంగాధర్‌కు అందజేస్తున్న వినతి పత్రం అందిస్తున్న కాలనీవసుల



విచారణ జరుపుతున్న అధికారులు




ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ప్రియాంక, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు.

# మోడల్ పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**అమరాపురం, డిసెంబర్ 19:**
రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ప్రియాంక, వైస్ ప్రిన్సిపాల్ హనుమన్న ఆధ్వర్యంలో మోడల్ పాఠశాలలో అమరాపురం మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, కే.జీబీ.వీ. పాఠశాల, జె.కె. పాఠశాల, శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల నమూనాలను ప్రదర్శించారు. కార్బన్ డయాక్సైడ్, విద్యుత్ ఉత్పాదన, మంచినీటి శుభ్రత, డ్రిప్ ఇరిగేషన్ మోడల్, తదితర వాటిని ప్రదర్శించారు.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అధికారులకు, ప్రదర్శించిన వాటిపై వివరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, శ్రీనివాస్ మూర్తి,, ఏపీ మోడల్ పాఠశాల

సిబ్బంది మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు రవీంద్ర ,శ్రీనివాస్ మూర్తి . సైన్స్ ఎగ్జిబిషన్‌ను చూడడానికి వచ్చిన ఉపాధ్యాయులు



ఎంఇఓగా బాధ్యతలు చేపట్టిన మోహన్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

## మండల విద్యాశాఖ అధికారి-1గా మోహన్ బాధ్యతల స్వీకరణ

**స్వాగతం పలికిన ఏపీటిఎఫ్ నాయకులు..**

**రొళ్ల, డిసెంబర్ 19 :**
మండల విద్యాశాఖ అధికారి-1గా మోహన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఏపీ టి ఎఫ్ నాయకులు మండలానికి నూతనంగా వచ్చిన ఎం ఇ ఓ పదవిబాధ్యతలు తీసుకొన్న మోహన్ కి మండల ఏపీ టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యంజేరప్ప , మండల అధ్యక్షులు సుధాకర్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఏపీటి ఎఫ్ నాయకులు మండలాన్ని విద్యా పరంగా అభివృద్ధి చేయాలని,ఎం ఇ ఓ మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాసులు, హరికుమార్, శ్రీనివాసులు,ఎం ఆర్ సి సిబ్బంది, కృష?మూర్తి, బోజేగౌడ,,సి ఆర్ పి రవి, గిరి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఇఓ మోహన్‌ను ఏపీటి ఎఫ్ నాయకులు, ఎం ఆర్ సి సిబ్బంది ఘనంగా సన్మానించారు.



పార్టీలో చేరిన వారికి కండువా వేసి ఆహ్వానిస్తున్న గుండుమల తిప్పేస్వామి జెడ్పిటిసి ఉమేష్

## వైసీపీ నుండి టిడిపిలోకి 20 కుటుంబాలు చేరిక

**అగళి, డిసెంబర్ 19:**
మండల పరిధిలోని పి బ్యాడిగెరా గ్రామానికి చెందిన శివన్న బల్లి రాజప్ప నాగరాజు లింగప్ప కొల్లారప్ప హనుమంతరాయప్ప అశ్వతప్ప తదితర 20 కుటుంబాల వారు మడకశిరలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు.వారికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై అభిమానంతో తాము పార్టీలో చేరినట్లు తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టారని వారు తెలిపారు పార్టీకి ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా అగళి మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రజాప్రతినిధులు. జెడ్పిటిసి ఉమేష్,సింగిల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి,మండల కన్వీనర్ మధూడి తిప్పే స్వామి,మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కెంచప్పయాదవ్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.




గ్రామసభలో అధికారులకు సమస్యలను వివరిస్తున్న రైతు

## కె. శివరంలో రెవెన్యూ గ్రామసభ

**అమరాపురం, డిసెంబర్ 19:**
మండల పరిధిలో కె. శివరం గ్రామ సచివాలయ ఆవరణలో రెవిన్యూ గ్రామసభలో చిన్నాకార,సన్నాకార రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మరియు సద్వినియోగం చేసుకోవాలని ఆర్.ఐ. విన్సెంట్ పాల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కె.శివరం గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామ సభ వీఆర్వో సత్యరథ ఆధ్వర్యంలో ప్రారంభమైనది. గ్రామ సభలో ఆర్.ఐ. విన్సెంట్ పాల్ మాట్లాడుతూ 2024 సంవత్సరం కు ముందు పట్టా భూములకు అగ్రిమెంట్లు రాసుకున్న రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే వాటిని రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులో తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగవేణి , అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ జ్యోతి, వీ.ఆర్.ఏ.లు

# హల్కూర్ పంచాయతీ విభజనపై గ్రామసభ

**హల్కూర్, ఉదగురు పంచాయతీ కేంద్రాలుగా ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం..**

**అమరాపురం, డిసెంబర్ 19:-**
అమరాపురం మండలంలోని హలకూరు గ్రామ పంచాయతీ విభజన పట్ల గ్రామ సభ నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గౌరమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం హల్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలో హల్కూర్, చిట్నడకు,ఉదుగురు, కాచికుంట గ్రామాలు ఉండగా,ప్రస్తుతం పంచాయతీ విభజనకు ప్రతి పాదనలో భాగంగా హల్కూర్,,చిట్నడుకు,రెండు గ్రామాలు కలసి ఒక పంచాయతీగా, ఉదగూరు, కాచికుంట రెండు గ్రామాలు కలసి మరొక పంచాయతీగా విభజించేందుకు ఆయా గ్రామాల అన్ని పార్టీల నాయకులు,నాలుగు గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందన్నారు.గ్రామ సభలో ప్రజలు,ప్రజా ప్రతినిధులు,నాయకులు చేసిన ప్రతి పాదనలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని కార్యదర్శి గౌరమ్మ వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమక్క, మాజీ సర్పంచ్ ప్రకాష్, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, మాజీ డీలర్ సీనప్ప , డీలర్ హేమరాజు, నాగరాజు, మెంబర్ నాగరాజు ,ఫీల్డ్ అసిస్టెంట్ ఓంకార్, కో కన్వీనర్ జయరాం, పంచాయతీ కన్వీనర్ ఆనంద్, బసవరాజు పుట్టరాజు,తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న కార్యదర్శి గౌరమ్మ , మాజీ డీలర్ సీనప్ప



సీఎంఆర్ఎఫ్ చెక్కులను శ్రీరామ్ చేతుల మీదుగా అందుకుంటున్న లబ్ధిదారులు

# సీఎం సహాయనిధితో కష్టాల్లో ఉన్నవారికి అండ

**ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల లబ్ధిదారులకు రూ.4.80 లక్షల చెక్కుల పంపిణీ పరిటాల శ్రీరామ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా**

**ముదిగుబ్బ, డిసెంబర్ 19:**
కష్టకాలంలో పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మరోసారి నిరూపితమైంది. ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.4.80 లక్షల విలువైన చెక్కులను ముదిగుబ్బలోని తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఊరటనిస్తోందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరంలో ఉన్న ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**ముదిగుబ్బ మండలానికి చెందిన లబ్ధిదారులు**
ముదిగుబ్బ మండలం పెద్దచిగుళ్లరేవు గ్రామానికి చెందిన రాగే నారాయణస్వామికి రూ.1,20,859, ముదిగుబ్బ పట్టణానికి చెందిన షేక్ హుస్సేన్ పీరాకు రూ.1,00,527 విలువగల చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు.

**తాడిమర్రి మండల లబ్ధిదారులకు పంపిణీ**
తాడిమర్రి మండలం దాడితోట గ్రామానికి చెందిన అనితకు రూ.1,28,363, భీమరాయుని పేటకు చెందిన బి.సూర్యనారాయణ రెడ్డికి రూ.45,537, రామాపురానికి చెందిన సాకే రామదేవికి రూ.27,114, ఎం.అగ్రహారానికి చెందిన కె.రాజప్పకు రూ.27,541, పిన్నధరి గ్రామానికి చెందిన ఎం.ఆదిలక్ష్మికి రూ.30,028 విలువగల చెక్కులను అందజేశారు.

లబ్ధిదారుల్లో ఆనందం...
సీఎం సహాయనిధి అందడంతో తమ చికిత్సలు, కుటుంబ అవసరాలను కొనసాగించ గలుగుతున్నామని లబ్ధిదారులు తెలిపారు. కష్టకాలంలో ప్రభుత్వం తమకు అండగా నిలిచిందని వారు ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుమ్మల మనోహర్, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వరకు చేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పరిటాల శ్రీరామ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మట్టి ఆరోగ్య కార్డులపై రైతులకు అవగాహన సదస్సు

**పెద్దకడబూరు, డిసెంబర్ 19 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో మట్టి ఆరోగ్య కార్డులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిణి సునీత హాజరయ్యారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ మట్టి ఆరోగ్య కార్డు అనేది రైతులకు వారి పొలాల మట్టి నాణ్యత గురించి సరైన సమాచారం అందించే ముఖ్యమైన పత్రం అని ఇది వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో ఎంతో సహాయపడుతుందన్నారు. దీని ద్వారా మట్టి పోషక స్థితి తెలుసుకోవడం మట్టిలో ఉన్న నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం, సూక్ష్మ పోషకాలు వంటి వాటి గురించి తెలుసుకోవచ్చునన్నారు. అవసరమైన మేరకే ఎరువులు వాడడం వల్ల ఖర్చు తగ్గి, మట్టి దెబ్బతినకుండా ఉంటుందని సూచించారు. తద్వారా పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. ఇది మట్టి సారాన్ని కాపాడుకోవడంలో, దీరకాలం ఉత్పాదకత నిలుపుకోవడంలో సహాయపడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ అధిక ఎరువుల వినియోగం తగ్గడంతో భూమి, నీటి కాలుష్యం తగ్గుతుందన్నారు. సరైన పంటల ఎంపిక మట్టి స్వభావాన్ని బట్టి అనుకూలమైన పంటలను ఎంచుకోవచ్చునన్నారు. మట్టి ఆరోగ్య కార్డు రైతుకు మార్గదర్శకంలా పనిచేస్తుందని తెలిపారు. ఇది శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడానికి, స్థిరమైన వ్యవసాయ అభివ ృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సిబ్బంది పవన్ పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా అధికారిణి సునీత



మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**టీడీపీ నేతల భరోసా..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 19 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామానికి చెందిన దళిత పెద్ద నరసప్ప మనవడు అన్విక్ అనే బాలుడు అనారోగ్యంతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అనుచరులు టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ యంకన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బజారి, టీడీపీ నాయకులు భీమన్న, కొత్తూరు రంగన్న, కాశీం, తాయన్న, చిన్న భీమేష్, లాజర్, కొలిమి రంగన్న, శాంతప్ప, ఏసన్న, దేవదానం, చిన్న తిప్పన్న శుక్రవారం అన్విక్ మ ృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామ మాజీ సర్పంచ్ రామన్న తరుపున మట్టి ఖర్చులకు రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దకడబూరు, డిసెంబర్ 19 :**
104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పెద్దకడబూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం వైద్యాధికారులు ఫిరదౌస్, కేజియాలకు 104 సబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా 104 ఎంఎంయూ ఆపరేటర్ వీరేష్, డ్రైవర్ అబ్దుల్ నబి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి 104 ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. 104 ఉద్యోగుల సమస్యలను ఉన్నత అధికారులకు తెలియజేసినందుకుగాను 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సస్పెన్షన్ లెటర్ ను ఇవ్వడం సరికాదన్నారు. తక్షణమే ఈ సస్పెన్షన్ లెటర్ ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సస్పెండ్ చేసిన 104 డ్రైవర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరారు. భవ్య యజమాన్యం తగ్గించిన జీతాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. 104 ఉద్యోగులకు క్రితం మాదిరిగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను తీసుకోవాలన్నారు. 7 నెలలు పూర్తి అయినా భవ్య యాజమాన్యం నిలిపి వేసిన ప్లే స్లిప్పులు, నియామక పత్రాలు, ఐడి కార్డులు వేంటనే ఇవ్వాలని కోరారు. 104 సంజీవని ద్వారా గ్రామ ప్రజలకు దీరకాళిక వ్యాదులతో బీపీ, షుగర్, ఫిట్స్ మరియు ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రజలందరికి నివారణ మందులను ప్రభుత్వమే అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న గత అరబిందో యాజమాన్యం బకాయిలను పూర్తిగా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని 104 ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు



విరాళాల సేకరిస్తున్న కార్యకర్తలు

# ఆల్ ఇండియా మహాసభ నిర్వహణకు విరాళాలు సేకరణ

**అమరాపురం, డిసెంబర్ 19:**
18 వ సిఐటియు అల్ ఇండియా మహాసభలులో భాగంగా విశాఖ పట్నం నగరంలో మహా సభను నిర్వహించడం కోసం అమరాపురంలో శుక్రవారం సిఐటి యు ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు నాగమణి, ఉపాధ్యక్షురాలు అనసూయ, అంగన్వాడి కార్యకర్తలు, సిఐటియు మండల కార్యదర్శి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**జేఏసీ నాయకుల రాస్తారోకో ..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 19 :**
ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జేఏసీ నాయకులు సోమప్ప సర్కిల్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రంగయ్య, రాజేష్, చిన్ని ప్రసాద్, మాట్లాడుతూ ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజక వర్గాలు అనుకోని ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు నిత్యం వలసలకు బాంబే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుంది వలసలను నివారణ చేయవచ్చు జిల్లా కేంద్రానికి అనువైన ప్రభుత్వ భూములు వేల ఎకరాలు ఉన్నాయిప్పటికీ ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యా కేంద్రాలు ఉన్నాయి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉంది ఇక్కడ ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా ఉన్నాయన్నారు. జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి ఆర్డిఎస్ కుడి కాలువ ద్వారా వ్యవసాయ సాగు నీరు కూడా అందుతుందన్నారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే పత్తికొండ,మంత్రాలయం,ఆదోని, ఆలూరు, కోడుమూరు వంటి ప్రాంతాలకు మధ్యలో ఉన్నందున రవాణా పరంగా అందరికీ అందుబాటు ఉంటుందన్నారు. పక్కనే మంత్రాలయం దేవస్థానం ఉన్నందున దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారని, దీంతో మంత్రాలయం నగరంగా మారుతుందన్నారు. మంత్రాలయంను పర్యాటక ప్రాంతం చేస్తూ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు. ఎమ్మిగనూరు అంటే ఇక్కడ ప్రజలు శాంతి యూత వాతావరణానికి మారుపేరు అని, అనేక మంది చేనేత కార్మికులు ఇక్కడ జీవిస్తున్నారన్నారు జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఇక్కడ చేనేత వస్త్ర పరిశ్రమలు పెరిగి ఒక బ్రాండ్ ఏర్పడి దేశ విదేశాలకు వస్త్రాలు ఎగుమతి అవుతాయన్నారు ఎమ్మిగనూరులో అన్ని మతాల వారు కులాల వారు కలసిమెలసి జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ప్రకటించి ఆదోనిని పారిశ్రామికంగా జంట నగరలుగా అభివ ృద్ధి చేయాలిని కోరారు. వెనుకబడిన ఆలూరులో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి పత్తికొండలో రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార పరంగా అభివృద్ధి చేయాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఆదోని జిల్లా గురించి డిమాండ్ చేస్తున్నారని, అందులో ఒక డిమాండ్ అయిన ఎమ్మిగనూరు అభివృద్ధి కోసం చేయలేదన్నారు.. ఈ ఎమ్మిగనూరు ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను తుంగలోకి తొక్కుతున్నారన్నారు. మీకు ఓట్లు వేసిన ప్రజల గూర్చి మాట్లాడకుండా ఉండటం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బతుకమ్మ, విజయ్,రాము, వెంకటేష్, అనిల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేఏసీ నాయకులు



రాస్తారోకో నిర్వహిస్తున్న జేఏసీ నాయకుల

# చంద్రబాబుకి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు పట్ల హర్షం

***మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న ..***
***సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి..***
***ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ ..***
***ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ ..***









**రోళ్ల, డిసెంబర్ 19 :**
ఇండియన్ ఎకనమిక్ టైమ్స్ సంస్థ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ప్రకటించడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి,ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడ్ తెలిపారు.రాష్ట్రంలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఇతర దేశాల నుండి పెట్టుబడులు ఆకర్షణతో రాష్ట్రాన్ని అగ్రపథంలో నడుపుతున్న చంద్రబాబు కృషికి ఎకనమిక్ టైమ్స్ సంస్థ అవార్డును ప్రకటించడం హర్షించదగిన విషయమన్నారు. విజనరీ లీడర్ కు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వచ్చిన సందర్భంగా చంద్రబాబు కి వారు శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు.

# శ్రీ లక్ష్మీదేవికి విశేష పూజలు

**అమరాపురం, డిసెంబర్ 19:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ లక్ష్మీ దేవి ఆలయం. శుక్రవారం శ్రీ లక్ష్మీదేవికి అభిషేకం, కుంకుమార్చన సోడోపచార పూజలు పంచామృత అభిషేకం, లక్ష్మీదేవి అమ్మవారికి పూలతో అలంకరణ ఆలయ అర్చకులు సిద్ధార్థ స్వామి శ్రీ జోగప్ప స్వామి వైభవంగా వివిధ రకాల పూజలు చేసి వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు అన్నదానం చేశారు







వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు

# మల్లెల గ్రూప్స్ ఆధ్వర్యంలో "అందరి క్రిస్మస్" వేడుకలు

**400 మంది వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు దుస్తులు పంపిణీ**
**ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 19 :**
ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, ఆయన సతీమణి మల్లెల సునీల ఆల్‌ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో క్రిస్టియన్ రిఫార్మ్ చర్చి ఆవరణలో "అందరి క్రిస్మస్" ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల దంపతులు 400 మంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి చర్చి పాస్టర్ రవితేజ వాక్యోపదేశం చేశారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించినప్పుడే నిజమైన మానవత్వమని, క్రీస్తు బోధనలను అనుసరించి, ఆచరించి , ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని సందేశం ఇచ్చారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న ప్రసంగిస్తూ డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు కుల మతాలకు అతీతంగా అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.
నల్ల జాతీయుల హక్కుల కోసం పోరాడిన నెల్సన్ మండేలా స్ఫూర్తితో వికలాంగుల హక్కుల కోసం పోరాడిన నల్ల సూర్యుడు ఆల్ ఫ్రెడ్ రాజు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ కోట ఖదీర్, జమాతే ముస్లిం హిందూ జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా, మూమెంట్ ఐడియాల్ యూత్ పట్టణ అధ్యక్షులు ముల్లా ఇస్మాయిల్, దివ్యాంగుల సాధికారిక ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాగరాజు, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు యు. సామేల్, మల్లెల గ్రూప్స్ సభ్యులు మల్లెల జీవన్ సుశీల్, సుమాల మత్తు, అజిత్ సతీష్, సిఆర్సి సంఘ పెద్దలు దేవ ప్రసాద్, చిక్కెన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి, మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు

# ఘనంగా వైసీపీ మండల కన్వీనర్ శివారెడ్డి జన్మదిన వేడుకలు

**పెద్దకడబూరు, డిసెంబర్ 19 :**
నందవరం మండల వైసీపీ కన్వీనర్ శివారెడ్డి జన్మదిన వేడుకలను ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నందవరం మండల, ఎమ్మిగనూరు పట్టణ, మండల వైసీపీ నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిగాయి. పార్లమెంటు సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్ ఆదేశాల మేరకు వైసీపీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ బలోపేతానికి మండలంలోని నాయకులను కలుపుకొని సమిష్టి నిర్ణయాలతో కృషి చేసిన వ్యక్తి శివారెడ్డి అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శాలను అనుసరిస్తూ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు బుట్టా రేణుకమ్మ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవలో నిలిచి పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ మాజీ చైర్మెన్ రుద్రగౌడ్ ఫోన్ ద్వారా శివారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు నజీర్ అహ్మద్, వైసీపీ సీనియర్ నాయకులు కేఆర్ రామకోటిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నగేష్, నందవరం మండలం వైసీపీ నాయకులు పులచింత సురేష్ గౌడ్, రమేశప్ప గౌడ్, ఎల్లగౌడ్ దత్తాత్రేయ గౌడ్, చాంద్ తాత, విరుపాక్షి, బంగారి, ఆదాము, బాపురం గంగవరం వెంకటరామిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు ఎంకప్ప, తెలుగు శీను, వంకాయల పంపయ్య గౌడ్ మిత్రులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పుండుకూర రంగన్న, బుడ్డప్ప, మైలే గణేష్, డ్రైవర్ ఈరన్న, గోల్డ్ భాష తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం





వైసీపీ నేత శివారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


వంట ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎంఈఓ నాగేశ్వర్‌నాయక్

# వంట ఏజెన్సీలు జాగ్రత్తలు పాటించాలి

**ఎంఈఓ నాగేశ్వర్‌నాయక్ ..**

**ముద్దనూరు, డిసెంబర్ 19:**
పాఠశాలలో వంట ఏజెన్సీలు, వంటలక్కలు జాగ్రత్తలు పాటించాలని ఎంఈఓ నాగేశ్వర్‌నాయక్ పేర్కొన్నారు. స్థానిక స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణంలో శుక్రవారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల వంట ఏజెన్సీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పాఠశాల ప్రధాన వంటలు చేయువారు, వంట రూముల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే వంట చేయు సమయంలో వ్యక్తిగత శుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి-1 సి.అన్నయ్య, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.


అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్న సిడిపిఓ కొండమ్మ, జమ్మలమడుగు శివ నారాయణ రెడ్డి

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

**ముద్దనూరు, డిసెంబర్ 19 :**
స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్వాడీ ఉపాధ్యాయులకు 194 స్మార్ట్ సెల్‌ఫోన్లను సిడిపిఓ కొండమ్మ, జమ్మలమడుగు శివ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు సిబ్బంది చౌటుపల్లె సర్పంచు, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


ఇంచార్జి మేయర్ రూప్ కుమార్‌ను సన్మానిస్తున్న టిడిపి నేత చంద్ర ఉమామహేశ్వరరావు

# ఇంచార్జి మేయర్ రూప్ కుమార్‌కు సన్మానం

**టిడిపి నేత చంద్ర ఉమామహేశ్వరరావు ..**

**ఉదయగిరి(వరికుంటపాడు) డిసెంబర్ 19 :**
నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం నూతన ఇంచార్జ్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన రూప్ కుమార్ యాదవ్‌ను వరికుంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాశాలువాతో సత్కరించే పుష్పగుచ్చం అందజేశారు. .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి

**మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్.**

**అగళి, డిసెంబర్ 19:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి



జన్మదిన వేడుకలు అగలి పట్టణంలో రేపు (ఆదివారం)ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా మండలంలోని ప్రతి పంచాయతీలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈముఖ్యమైన కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్పతో పాటు ముఖ్య నాయకులు హాజరవుతారు.కావున రాష్ట్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ మండల నాయకులు,కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్లు,ఎంపీటీసీలు, పార్టీ పెద్దలు,నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు,వివిధ అనుబంధ కమిటీ సభ్యులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,ప్రతి ఒక్కరూ తప్పక హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు స్టూడియో శ్రీనివాస్ కోరారు

# బాధిత కుటుంబానికి పరామర్శ

**టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి..**

**అట్లూరు, డిసెంబర్ 19:**
మండలంలోని సోమశిల ప్రాజెక్టు పునరావాస కాలనీ ఎస్.వెంకటాపురం రంగంపల్లి కాలనీకి చెందిన తెదేపా నాయకుడు కోటపాటి నరసింహులు, కోటపాటి పెంచలయ్య సోదరుల తండ్రి కోటపాటి బాలనర్సయ్య గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త , ఇంచార్జ్, మాజీ


పెంచలయ్యను పరామర్శిస్తున్న ఎంపీటీసీ చిన్న గంగయ్య మాజీ ఎంపీటీసీ గంగయ్య కోటపాటి


పెంచలయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు, యువ నాయకుడు రితీష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కోటపాటి బాల నర్సయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులైన కోటపాటి పెంచలయ్య, కోటపాటి నరసింహులుకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, ఎంపీటీసీ చిన్న గంగయ్య, డైరెక్టర్ కోడికుతల శివ,మాజీ ఎంపీటీసీ గంగయ్య, రాజారెడ్డి, పుల్లారెడ్డి, సిమెంట్ కృషా?రెడ్డి , జెసిబి సుబ్బారెడ్డి,సిపిఎం వెంకటేష్ , పరుశురాముడు, మల్లెం కొండయ్య, ఓబులయ్య,వాకమల నరసింహులు, రాందాస్ స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# పల్స్ పోలియోపై అవగాహన కార్యక్రమం

**బద్వేల్ , డిసెంబర్ 19:**
జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పల్స్ పోలియో మెటీరియర్, బ్యానర్లను డాక్టర్ జి.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సచివాలయానికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రాజేష్ కుమార్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ 21వ తేదీ బూత్‌త స్థాయిలో పోలియో చుక్కలు వేయాలన్నారు. 22, 23వ తేదీల్లో బృందాలుగా విడిపోయి ఇంటింటికి సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వినయ్ కుమార్ , డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌమ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసు వెంగయ్య, పల్స్ పల్స్ పోలియో సూపర్వైజర్స్ వి.జనార్ధన్ రావు, శ్రీరాములయ్య, లక్ష్మీదేవి, వాణిశ్రీ, నాగమ్మ,



పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

# పంచాయతీ ఆదాయ వనరులపై సమీక్ష

**స్వామిత్వ ప్రాజెక్టు డైరెక్టర్ నిశాంత్ రెడ్డి..**

**దువ్వూరు, డిసెంబర్ 19:**
దువ్వూరు ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వామిత్వ అష్ట ప్రాజెక్టు డైరెక్టర్ నిశాంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు సొంత ఆదాయ వనరుల మీద దృష్టి సాధించాలన్నారు. గ్రామాలలోని నివాస ప్రాంతాల ఆస్తుల సర్వే మరియు మ్యాపింగ్ కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పథకం అని తెలిపారు. ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యాలు ఆస్తుల యాజమాన్య హక్కుల రికార్డులను సృష్టించడం, ఆస్తి వివాదాలను తగ్గించడం, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి ఖచ్చితమైన జి ఎల్ ఎస్ మ్యాప్ లను ఉపయోగించుకోవడానికి వీలు కల్పించి ఆర్థిక స్థిరత్వం తీసుకురావడం దీని ద్వారా పాపర్టీ కార్డు జారీ చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జె.సుబ్బారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ యాదవ్, వెంకటరమణారెడ్డి , సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మండల అధికారులు


# పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన


**రామకుప్పం, డిసెంబర్ 19:**
ప్రజలకు పల్స్ పోలియోపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని విజలాపురం వైద్యాధికారిణి డాక్టర్ పూజిత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నరు. ప్రతి ఇంటిలో ఉన్న ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించు కోవాలన్నారు. వేపించవలసిన బాధ్యత మనందరి పైన ఉందని చెప్పారు. పోలియో వ్యాధి నిరోధానికి పోలియో చుక్కలు అవసరమన్నారు. 22వ తేదీ సిబ్బంది ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రమీల, ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ పి లు,ఆశా కార్యకర్తలు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.


పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ పూజిత

# ఏబీసీడీ అవార్డు అందుకున్న కనేకల్ యస్ఐ నాగమధు

**కనేకల్ , డెసింబర్ 19:**
రాష్ట్రస్థాయి ఏబిసిడి అవార్డులకు కనేకల్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న నాగమధు ఎంపికయ్యారు. కాంబోడియా దేశం నుండి ఫేక్ యాప్‌లు ఆపరేట్ చేస్తూ ఢిల్లీ కేంద్రంగా డబ్బును భారీగా ఫేక్ అకౌంట్లోకి బదలాయించిన సైబర్ నేరగాళ్ల గుట్టురట్టు చేసిన జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆధ్వర్యంలో రాయదుర్గం యుపిఎస్ , రాయదుర్గం రూరల్, జిల్లా సైబర్ విభాగం పోలీసులు ఈ ఆపరేషన్ చేపట్టారు. రాయదుర్గం మండలం వేపరాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నరసింహప్ప జూన్ నెల18న ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ పర్యవేక్షణలో కల్యాణదుర్గం డిఎస్పి రవిబాబు ఆధ్వర్యంలో రాయదుర్గం సిఐలు జయనాయక్, వెంకటరమణ, షేక్ జాకీర్ కనేకల్ ఎస్సై నాగమధు సారధ్యంలో పోలీసులు బృందాలుగా ఏర్పటి రంగంలోకి దిగారు. ఆగస్టు 1న ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి 41.20 లక్షల నగదు, 8 సెల్ ఫోన్లు 1 కారు, 20 ఏటీఎం కార్డులు, 15 సిమ్ కార్డ్స్, 5 బ్యాంక్ పాస్ బుక్కులు, 10 చెక్కుబుక్కులు రెండు రూటర్స్ స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా సృష్టించిన 13 ఫేక్ అకౌంట్లోకి సదరు డబ్బు వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్లో ద్వారా పలు అకౌంట్లోకి ఫ్రాడ్ చేసిన డబ్బు మార్పిడి చేశారు. క్రిప్టో కరెన్సీ ద్వారా దేశం దాటించేందుకు సిద్ధమైన సమయంలో సరైన టైంలో గుట్టు రట్టు చేశారు. ఇలాంటి కేసులను పరిష్కరించినప్పుడే ప్రజల్లో గౌరవం పెంపొందుతుందని ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని కేసులను సమర్ధవంతంగా సమిష్టిగా చేదించిందికు శ్రమిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యంత ప్రతిభ కనబరచాటాన్ని గుర్తించి ప్రతిష్టాత్మంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రకటించే అవార్డు ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్ అవార్డు జిల్లా కందకడం అందులో డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఎస్ఐ తెలిపారు.


ఏబిసిడి అవార్డుకు ఎంపికైన కనేకల్ ఎస్సై నాగమధు


డిజిపి హరీష్ కుమార్ గుప్తా నుంచి ఏబిసిడి అవార్డు నందుకున్న జిల్లా ఎస్పీ జగదీష్ బృందం


శ్మశానవాటికలో బోరు వేసేందుకు సిద్ధం చేస్తున్న టిడిపి నాయకులు పెంచలయ్య, సురేంద్ర

# హిందూ శ్మశానవాటికలో బోరు ఏర్పాటు

**ఎమ్మెల్యేాశం సునీల్ కుమార్‌కు ధన్యవాదాలు..**

**గూడూరు, డిసెంబర్ 19:**
గూడూరు రూరల్ గాంధీనగర్‌లో ఉన్న హిందూ శ్మశానవాటికలో బోరు ఏర్పాటు చేశారు. పట్టణంలో శ్మశాన వాటిక లేక హిందువులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సహాయ సహకారాలతో హిందూ శ్మశాన వాటిక ఏర్పాటటయింది. శ్మశానంలో కనీస అవసరాలు కల్పించాలని, బోరు వేయించాలని గత నెలలో గూడూరు టిడిపి ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్లో స్థానిక నాయకులు అర్జీ ఇచ్చారు. ఈ సమస్యను సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు తెలియజేయడంతో వారు వెంటనే స్పందించి గురువారం రాత్రి 8 గంటల సమయంలో శ్మశానంలో బోరు వేయించారు. ఈ విషయాన్ని శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్‌లో గాంధీనగర్ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ , ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివిజన్ డివిఎంసి సభ్యులు ఏసుపాకు పెంచలయ్య, రావూరు సురేంద్ర, టిడిపి నాయకులు బట్టేపాటి వెంకట కృష్ణయ్య, శ్రీపాదం ఉదయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ రెడ్డి, మాతంగి పటాస్, వర్ధన్ రెడ్డి, శ్యాం బాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు పట్ల హర్షం

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**

**బద్వేల్, డిసెంబర్ 19:**
ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్" అనే ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించడం యావత్ తెలుగుజాతికి గర్వకారణమని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ అన్నారు. పారిశ్రామిక రంగ సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణలో సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వానికి ఈ అవార్డు నిదర్శనమని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నతస్థాయి జ్యూరీ సీఎం చంద్రబాబును ఈ అవార్డుకు ఎంపిక చేయడం ఆయన పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడులకు అనుకూల ఉత్తమ రాష్ట్రంగా, దేశంలోనే గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా సీఎం చంద్రబాబు తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు, మౌలిక సదుపాయాల పాలన అభివృద్ధి, పారదర్శక రాష్ట్రాన్ని వేగవంతమైన అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని ఆయన తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంస్కరణలు, అవిశ్రాంత కృషి వల్లే ఈ ఘనత దక్కిందని పేర్కొన్నారు. ఈ అవార్డు ఆయన దూరదృష్టి గల నాయకత్వానికి దక్కిన సముచిత గౌరవమని సూర్యనారాయణ రెడ్డిఅన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




వైద్య శిబిరంలో టీకాలు వేస్తున్న పశు వైద్యాధికారులు

# బుక్కయపల్లెలో పశు వైద్య శిబిరం

**దువ్వూరు, డిసెంబర్19:**
పశువుల ఆరోగ్యం పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం కల్పిస్తున్న పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కడప డి యల్ డిఏ ఈవో డాక్టర్ రాజ తిమ్మారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దువ్వూరు మండల పరిధిలోని బుక్కయపల్లె గ్రామంలో 'రాష్ట్రీయ గోకుల్ మిషన్' పథకంలో భాగంగా భారీ పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 35 ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స, 76 దూడలకు, 156 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ, 72 పశువులకు ఇతర అనారోగ్య సమస్యలకు చికిత్స నిర్వహించారు. పాడి రైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్ల అందించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ఆర్. ధనుంజయరెడ్డి, ఇన్చార్జి పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్. రవీంద్ర రెడ్డి, పశువైద్యశాల సిబ్బంది మరియు స్థానిక పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పట్ల హర్షం

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ..**

**రామకుప్పం, డిసెంబర్ 19:**



దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ది ఎకనమిక్ టైమ్స్ అందించే 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దక్కించుకోవడంపై మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో నిర్విరామంగా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి ఈ అవార్డు లభించిందన్నారు. గత అయిదేళ్లలో ధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరించి పారిశ్రామికీకరణ ప్రగతికి నూతన సంస్కరణలతో శరవేగంతో బాటలు వేస్తున్నారు. 18 నెలల్లో రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావడంతోపాటు జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కట్టేలా చేశారన్నారు. సీఎం చేపట్టిన పారిశ్రామిక సంస్థలను దేశం మొత్తం గుర్తించిందన్న విషయం ఈ అవార్డు ద్వారా స్పష్టమైందన్నారు.
నిర్మలాసీతారామన్, అరుణ్ జైట్లీ, పీయూష్ గోయల్ వంటి ప్రముఖులు గతంలో ఈ అవార్డు అందుకున్నారన్నారు. గడ్డ కట్టే చలిలో కూడా దావోస్‌లో పర్యటించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చేలా ఆయన కృషి చేశారు. నేడు రాష్ట్రానికి గూగుల్ క్లౌడ్, కాగ్నిజెంట్, టీసీయస్ వంటి అనేక కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. 23 రోజుల్లోనే ప్లగ్ అండ్ ప్లే విధానం, సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు ఇస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఆంధ్రప్రదేశ్ ప్రపంచాన్ని ఆక్రమించేలా చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు.

# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

**యాడికి, డిసెంబర్ 19 :**

యాడికి మండల కేంద్రంలో శుక్రవారం యాడికి ప్రభుత్వ వైద్యులు సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈవీ దేవి ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి యాడికి కోటవీధి. చెన్నకేశవ స్వామి ఆలయం మీదుగా యాడికి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కోన రోడ్డు గుత్తి రోడ్డు ఎమ్మార్వో ఆఫీస్ మీదుగా యాడికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీలో వైద్యులు సాయి సుమంత్ రెడ్డి. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు. సిహెచ్ ఓ జుబేదా. మేల్ సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్. ఏఎన్ఎంలు ఎమ్ ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు మొదలగు వాళ్ళు పాల్గొన్నారు 21వ తేదీ పల్స్ పోలియో కార్యక్రమంలో యాడికి మండలంలో యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలిపి 5 రూట్లుగా విభజించి మరియు రెండు ట్రాన్సిట్ పాయింట్లు ఆర్టిసి బస్టాండ్, రైల్వే స్టేషన్ ఒక మొబైల్ టీం గా విభజించడం జరిగినది 50 పల్స్ పోలియో బూతులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ 50 బూత్‌లలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు 4,434 మందికి పోలియోచుక్కలు వేయలని నిర్ణయించినట్లు తెలిపారు



పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


మానవహారం ఏర్పాటు చేసిన దృశ్యం

# ఇంటింటా స్వదేశీ - ప్రతి ఇంట స్వదేశీ కార్యక్రమం

**తాడిపత్రి, డిసెంబర్ 19:**

పట్టణంలో జయ నగర్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి మన స్వదేశీ వస్తువులు వాడాలని తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. అంబేద్కర్ నగర్ లోని బూత్ నంబర్ 208లో మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. వార్డులోని ప్రజలు అండర్ డ్రైనేజీ సమస్యలు బీజేపీ నేతల దృష్టికి తీసుకు రావడంతో సంబంధించిన అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి కవితా శర్మ, మాజీ నియోజకవర్గ కన్వీనర్ రంగనాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి, వంశీ, భాను, విజయలక్ష్మి, ఆనంద్, ఆనంద్ రెడ్డి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ మహిళా నేతలు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు

# ఘనంగా అష్ఫాకుల్లా ఖాన్ వర్ధంతి

**తాడిపత్రి, డిసెంబర్ 19:**

స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ వర్ధంతిని స్థానిక బండా మసీదు సర్కిల్‌లో శుక్రవారం పాస్బన్-ఎ-అహ్లే సున్నత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఖాజి సయ్యద్ హయాత్ బాషా ఖాద్రి అధ్వర్యంలో అష్ఫాకుల్లా ఖాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఖాజి సయ్యద్ హయాత్ బాషా ఖాద్రి మాట్లాడుతూ నా మాతృభూమిని ఆంగ్లేయుల శృంఖలాల నుంచి విముక్తం చేయాలనుకున్నానని, తన త్యాగం వృథా కాదని, మరెందరో త్యాగధనులకు స్ఫూర్తినిస్తుందని, నా హిందూస్థాన్ స్వేచ్ఛా వాయువులు పీలుస్తుందని, చాలా త్వరగా బానిస సంకెళ్ళు తెగి పోతాయని, భారతదేశం లోని ఏడు కోట్ల ముస్లింలలో దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడుగా గర్వపడుతునాన్నని అష్ఫాఖుల్లా ఖాన్ ఉరితాడును ముద్దాడి మెడలో తానే వేసుకున్నాడని తెలిపారు. నా దేశ సోదరులారా మీరు మొదట భారతీయులని, ఆ తర్వాతే వివిధ మతా లవారని, మీరే మతం వారైనప్పటికీ పరస్పరం కలహించుకోకుండా ఐకమత్యంతో ఆంగ్లేయులను ఎదిరించాలని, దేశ విముక్తే మన లక్ష్యం కావాలని అష్ఫాఖుల్లా ఖాన్ కోరుకున్నాడని తెలిపారు. భరతమాత స్వేచ్ఛ కోసం సర్దార్ భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ కంటే నాలుగు సంవత్స రాల ముందే ఉరిశిక్షపడిన దేశభక్తుడు అష్ఫాఖుల్లా ఖాన్ యని కొనియాడారు. ఈకార్యక్రమంలో వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అయూబ్, పాస్బన్-ఎ-అహ్లే సున్నత్ కమిటీ సభ్యులు రఫీ, రోషన్, మున్నా, నియాజ్, మహబూబ్ బాషా, కరీం పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న కమిటీ సభ్యులు


అష్ఫాకుల్లా ఖాన్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే కాలువ..

**డి హీరేహాళ్, డిసెంబర్ 19:**

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే ప్రజల ఆగ్రహానికి గురి కావడంతోపాటు శాఖ పరంగా చర్యలు తప్పవని రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం డి హీరేహాళ్ గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రజ దర్బార్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి మండలం పరిధిలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన గ్రామస్తులు తమ సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులకు అందజేశారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు సంబంధిత అధికారులకు సమస్య తీరుబట్టి తక్షణమే పరిష్కరించాలని సూచిస్తూ, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలపై నివేదికలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అధికారులకు సూచించారు. డి హీరేహాళ్ గ్రామంలోని బీసీ కాలనీలో తాగునీరు సక్రమంగా అందించడం లేదని కేవలం ఒక గంట మాత్రమే తాగునీరుని సరఫరా చేసి నిలిపివేస్తున్నారని, తాగునీరు సమస్య పంచాయతీ అధికారులకు అనేకసార్లు విన్నవించుకున్న పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని ఆ కాలనీ మహిళలు ఎమ్మెల్యే శ్రీనివాసులు దృష్టికి తీసుకువచ్చారు. మా కాలనీలో చెత్త కుప్పలు మురికి కాలువ పూడికతీత పనులు చేయకపోవడంతో ఎక్కడికక్కడే మురికి నీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోందని, పంచాయతీ కార్మికులు నెలకు ఒకసారి మాత్రమే వస్తున్నారని ఆ కాలనీ మహిళలు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే కాలువ పంచాయతీ సిబ్బందిని పిలిపించి ప్రతిరోజు ప్రతి కాలనీలో మురికి కాలువ శుభ్రం చేయడంతో పాటు చెత్తను తరలించాలని వారికి ఆదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా దర్బార్ వేదికలో వివిధ గ్రామాల నుండి 388 అర్జీలు వచ్చాయని అందులో 217 అర్జీలు ప్రోగ్రెస్‌లో ఉన్నాయని మిగిలిన 161 అర్జీలు పరిష్కారం చేశామని ఆ తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో మరోసారి తన నిబద్ధతను చాటుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికకు ప్రజల నుండి వినతుల వెల్లువ కొనసాగుతోందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో తమ సమస్యలు సత్వరం పరిష్కారం అవుతుందని నమ్మకంతో వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమస్యలపై అర్జీలను ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలువ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రజా పరిష్కారం వేదిక వంటి కార్యక్రమాల ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు క ృషి చేస్తానని ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు హామీ ఇచ్చారు. అర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచనలు ఇచ్చి పెండింగ్ లో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆదేశించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై మరి నమ్మకం పెరిగిందని, సేవ ద ృక్పథంతో పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నిజంగా సేవకు ప్రతిరూపంగా నిలుస్తోందని ప్రజల అభిప్రాయపడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంత రెడ్డి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశులు తాసిల్దార్ శ్రీనివాసులు మండల అభివ ృద్ధి అధికారి దాసా నాయక్ పంచాయతీరాజ్ డిఇ సుధాకర్ నాయక్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఎంపీటీసీలు తలారి గంగాధర మొండి మల్లికార్జున , ఆయా శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



ప్రజా దర్బార్ వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి



ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు
పోలియో చుక్కల కార్యక్రమం పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధికారులు

# హద్దులు దాటొద్దు... పద్ధతిగా ఉండు..

## మాజీ ఎమ్మెల్యే కాపు పై ఎమ్మెల్యే కాలువ మండిపాటు..

**డి హీరేహాళ్ /రాయదుర్గం డిసెంబర్ 19**

కూటమి పొత్తు ధర్మాన్ని పాటిస్తున్నామని, అనవసర వ్యాఖ్యలతో బిజెపి పార్టీ ప్రతిష్టకు మచ్చ తెచ్చేలా వ్యవహరించవద్దని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ఘాటుగా హెచ్చరించారు. శుక్రవారం డి హీరేహాల్ గ్రామంలోని నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర రాష్ట్రంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన ఈ మూడు పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి అందరి సహకారంతో అధికారంలోకి వచ్చామని, వచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని తపనతో పని చేయాలి తప్పా, వ్యక్తిగతంగా హద్దులు దాటి మాట్లాడడం మానుకొని రాజకీయ పరిమితులు గుర్తుంచుకొని వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి కి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చురుకలనటించారు. నాపై వ్యక్తిగతంగా నాలుగు ఐదు సార్లు మీడియా లో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాపు రామచంద్ర రెడ్డి నీ హద్దు నువ్వే తెలుసుకో, కూటమి స్ఫూర్తికి విరుద్ధంగా మాట్లాడితే సహించేది లేదని కఠిన స్వరంతో ఎమ్మెల్యే కాలువ హెచ్చరించారు. కూటమిలో భాగస్వామ్యంగా ఉన్న బిజెపి పార్టీ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి నేత పై ఉందని ఆయన గుర్తు చేశారు. అనవసరమైన విమర్శలు వ్యక్తిగత ఆరోపణలతో ప్రజల్లో గందరగోళం సృష్టించడం సరికాదని రాజకీయాల్లో పద్ధతి, పరిమితి తప్పనిసరి అని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. కూటమి ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తే తగిన విధంగా నీకు సమాధానం ఉంటుందని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా వ్యక్తిగత విమర్శలతో రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నించడం సరికాదని ఆయన హితవు పలికారు. అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కాల్వ తెలిపారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కి ఆయన సూచించారు.2014- 2019 మధ్యకాలంలో అప్పటి వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న కాపు రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అనవసరమైన అక్రమ కేసులు పెట్టించి మా కార్యకర్తలను క్షోభకు గురిచేసారని కాలువ శ్రీనివాసులు అన్నారు. మమ్ములను తీవ్రంగా ఇబ్బందులకు చేసినా పొత్తు ధర్మాన్ని పాటించి బిజెపి పార్టీలోకి చేరిన కాపు రామచంద్రారెడ్డిని ఒక్క మాట కూడా ఇంతవరకు నేను నోరు జారలేదని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ అధినేత మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నన్ను ఆదరించి రాయదుర్గ ప్రాంతానికి పంపించాడని, ఇక్కడ ప్రజలు కూడా నాపై నమ్మకం ఉంచి ప్రతిపక్షాలు ఊహించలేనంత మెజార్టీతో గెలిపించారని కాల్వ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. నేను ఈ రెండేళ్లలో రాయదుర్గం ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేసి నా రుణం తీర్చుకుంటానని అంతవరకు ఎవరైనా నాపై అనవసరమైన ఆరోపణలు చేసిన నేను మాత్రం సహనంతో ఉంటూ సమయం పాటిస్తానని, ఎమ్మెల్యే కాలువ అన్నారు. నాకు విరుద్ధంగా ఎదురుగా వస్తున్న ఎదురుటోనికి ఇబ్బంది.... ఎదుటోడు నాకోసం వచ్చిన ఎదుటోనికి ఇబ్బంది... అంటూ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డిని ఎమ్మెల్యే కాలువ హెచ్చరించారు. అవినీతి అక్రమాలకు పబ్లిక్‌గా పాల్పడినందుకు ప్రజలు గుణపాఠం చెప్పడం తోపాటు నిన్ను గతంలో ఎమ్మెల్యేను చేసిన పార్టీ కూడా జరిగిన ఎన్నికల్లో దూరం పెట్టిన నీకు ఇంకా మంచి బుద్ధి రాలేదని మాజీ ఎమ్మెల్యే కాపును ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. అధికారం పోయిన తర్వాత జీర్ణించుకోలేక రాజకీయ పరాభవంతో మానసిక స్థాయి దిగజారిపోయి ఇలాంటి చిల్లర ప్రకటనలు చేయడం నీకు నువ్వే సాటి అంటూ మాజీ ఎమ్మెల్యే కాపు పై ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు. రాయదుర్గం ప్రాంతంలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తుండటాన్ని చూసి ఓర్వలేక తన రాజకీయ ఉనికే ప్రసనార్థకమవు తుందన్న భయంతోనే మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఈ కుట్రలకు తెర లేపారని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఆరోపించారు. ప్రజల్లో నాకున్న మద్దతే నీకు భయం, ఆ భయమే నీ రాజకీయాన్ని విషపూరితం చేస్తోంది అని ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. నేను బెదిరింపులకు భయపడే వాడిని కాదు, తాను ప్రజాక్షేత్రంలో ప్రత్యక్షంగా ఎదురు దాడి చేస్తానని నీలాగా దిగజారిన రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. నేను బెదిరింపులకు భయపడే వ్యక్తిని కాను నాకు అంగ బలం అర్థబలం తెలుగుదేశం పార్టీ అయితే, ప్రజలే నా శక్తి, ప్రజలే నా అస్త్రం, నా అభివృద్ధి పనులకు అడ్డుపడితే రాయదుర్గం ప్రజలే నీ రాజకీయ సమాధి గోరి కడతారని మాజీ ఎమ్మెల్యే కాపును ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చురకలాంటించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ చైర్మన్ ఉండాల హనుమంత్ రెడ్డి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశులు మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఎంపిటిసిలు తలారి గంగాధర మొండి మల్లికార్జున, రాములు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

# తల్లిదండ్రుల తర్వాత అంతటివారు అంగన్వాడీ టీచర్లు

## ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు..

**కనేకల్, డిసెంబర్ 19:**

పిల్లల పాలిట తల్లిదండ్రులు తర్వాత తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వహించేది అంగన్వాడి ఉపాధ్యాయులేనని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉపాధ్యాయులకు, సూపర్వైజర్లకు కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 138 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన అంగన్వాడి కార్యకర్తలకు సూపర్వైజర్లకు శుక్రవారం 145 సాంసంగ్ మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందరర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీటిని సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అంగన్వాడి కేంద్రాల సేవలు మరింత సమర్థవంతంగా అమలుపరచాలన్నారు. ఈ మొబైల్ ఫోన్లతో ట్రాకర్, రియల్ టైం మానిటరింగ్, వంటి కార్యక్రమాలు అమలు చేయవచ్చునారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను వారి కష్టాలను పరిశీలించి వారి సమస్యలను తీరుస్తుంది అన్నారు. ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ మొబైల్ ఫోన్ ద్వారా తల్లి శిశు ఆరోగ్య సేవలు మరింత మెరుగవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సిడిపిఓ నాగమణి,సెక్టర్ సూపర్వైజర్లు ఈశ్వరమ్మ, గీత, శాంతమ్మ, తిరుపాల్ భాయ్, బ్లాక్ కోఆర్డినేటర్ వెంకటరంగయ్య, అంగన్వాడి వర్కర్లు పార్వతి, రామాంజి నమ్మ, శైలజ, జ్యోతి, రాధిక తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులును సన్మానించిన అంగన్వాడి సిడిపిఓ, క్లస్టర్ అధికారులు అంగన్వాడీ కార్యకర్తలు


అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు


మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులు

# పారిశుద్ధ కార్మికుల ధర్నా

**గుత్తి డిసెంబర్ 19:**

నిన్నటి దినమున నెల్లూరు కార్పొరేషన్ నందు సమ్మె కాలం జీతాలు ఇవ్వాలని, రిటర్మెంట్ అయినా కార్మికులకు కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్లు పరిష్కరించాలని హెూంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న కార్మికులపై లాఠీ చార్జ్ చేసి అరెస్టుకు నిరసనగా గుత్తి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం దగ్గర ఆందోళన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సి రమేష్,పారిశుద్ధ్యం అధ్యక్షుడు సూర్యనారాయణ కార్యదర్శి రామాంజనేయులు ఉపాధ్యక్షుడు మహేష్ సహాయ కార్యదర్శి సుంకన్న కోశాధికారి బాల రంగన్న మరియు ఈశ్వరయ్య హరి రత్నాలు పెద్దక్క భాగ్యమ్మ కర్రెమ్మ మరియు ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్షుడు రాజా కార్యదర్శి రవి ఉపాధ్యక్షుడు మురళి రాజకుమార్ సహాయ కార్యదర్శి ఆది నరసింహులు కోశాధికారి నక్కా శేఖర్ సాదిక్ బాబా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్, మండల కార్యదర్శి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు


వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**బెళుగుప్ప, డిసెంబర్ 19:**

బెళుగుప్ప మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం వినియోగదారుల ఫోరం దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ఇంగ్లీష్ మీడియంలో కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న, తెలుగు మీడియంలో మొదటి స్థానాలు సాధించారు. ఇంగ్లీష్ మీడియం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెళుగుప్ప విద్యార్థిని అనుశ్రీ, తెలుగు మీడియంలో కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లావణ్య మొదటి స్థానాలు సాధించారు. ఈ కార్యక్రమానికి బెళుగుప్ప, నరసాపురం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,బాలాజీ, ఉపాధ్యాయులు వెంకటేశు లు, వెంకటరమణ, స్వర్ణలత న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, బాలాజీ,రమణమూర్తి, పిడి గోపాల్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎన్నికైన ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సభ్యులు

# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**కనేకల్, డిసెంబర్ 19:**

ఎమ్మార్పీఎస్ నేత కెఎస్ బాబు ఆదేశాలు మేరకు మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తమ్మరాజు, ఉపాధ్యక్షులుగా ఏ.జైపాల్, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ సంయుక్త కార్యదర్శిగా బసవరాజు,కోశాధికారిగా అనిల్ కుమార్, వీరితోపాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తమ్మరాజు మాట్లాడుతూ కేఎస్ బాబు ఎమ్మార్పీఎస్ స్థాపించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ మాలిగా ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజు మాపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వారి యొక్క పోరాడే%శీ%దుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# హిందూ సమ్మేళన సభపై సమీక్ష

**గుత్తి, డిసెంబర్ 19:**

హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడం లక్ష్యంగా గుత్తిలో ఫుట్‌బాల్‌గ్రౌండ్లో ఆదివారం ఉదయం నిర్వహించనున్న హిందూ సమ్మేళన సమావేశం విజయవంతం చేయడంపై శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోట్రికే మధుసూదన్ గుప్తా స్వగృహంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆదివారం జరగనున్న హిందూ మహాసమ్మేళనం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున హిందూ బంధువులు హాజరయ్యే అవకాశం ఉందని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు కార్యక్రమాలను నిర్వహణపై ఆయన కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన గుప్తా నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో హిందూ సమ్మేళన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నిధి అగర్వాల్ అనుచిత ప్రవర్తన



నిధి అగర్వాల్ పట్ల అనుచిత ప్రవర్తన దర్యాప్తు చేపట్టిన పోలీసులు

నిధి అగర్వాల్ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది 'రాక్షసి లాంటిదని' పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది.



# మెగా ఫ్యాన్స్‌తో అనిల్ రావిపూడి మీట్ అండ్ గ్రీట్

అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న సినిమా మన శంకర వరప్రసాద్ గారు. నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి నుండి వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి మరియు గోల్డ్ బాక్స్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కనుకాగా జనవరి 12న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది మన శంకర వరప్రసాద్ గారు. ఈ నేపథ్యంలో మెగాస్టార్ అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి. ఫ్యాన్స్ కి గిఫ్ట్ హ్యాంపర్లు తో పాటు నూతన సంవత్సర క్యాలండర్స్, మనశంకర వరప్రసాద్ టీ షర్ట్స్.. పెన్ తో పాటు స్వీట్స్ మరికొన్ని మరికొన్ని బహుమతులు అందజేశారు. సినిమాకు సంబందించిన ముచ్చట్లతో పాటు ఇతర విశేషాలను కూడా ఫ్యాన్స్ తో పంచుకున్నారు మేకర్స్. అలాగే మెగాస్టార్ చిరు నుండి వింటేజ్ కామెడీ సినిమా వచ్చి చాలా కాలం అయింది ఇప్పుడు అలంటి సినిమాను ఇస్తున్నందుకు దర్శకుడు అనిల్ రావిపూడికి అభినందనలు తెలిపారు. వింటేజ్ స్టైల్ చిరు కామెడీ టైమింగ్ కు అనిల్ రావిపూడి మేకింగ్ కలగలిపి మన శంకర వరప్రసాద్ గారు సూపర్ హిట్ అవుతుందని ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.




# ఒక మంచి సినిమా ప్రయత్నం



'ఆలస్యమైనా ప్రేక్షకులకు మంచి సినిమా అందించాలన్నదే నా తపన. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతున్న 'డెకాయిట్' విషయంలో మేమంతా గర్వపడుతున్నాం అని అడివి శేష్ అన్నారు. ఆయన కథానాయకుడిగా... షానియల్ డియో దర్శకత్వంలో రూపొందుతున్న సినిమానే 'డెకాయిట్'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గురువారం హైదరాబాద్‌లో టీజర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కథానాయకుడు అడివి శేష్ మాట్లాడుతూ ఎక్కడికి పోయాడు? ఏం చేస్తున్నాడు? అంటూ నా గురించి ఎక్స్‌లో చర్చ జరుగుతోంది. నేను ఎక్కడికీ పోలేదు. ఈ సినిమానే చేస్తున్నా. ఇలా చాలా పెద్ద సినిమా. తెలుగు, హిందీ భాషల్లో చేశాం. నేను, షానియల్ కలిసి రాశాం. అనురాగ్ కశ్యప్ మాకు మార్గనిర్దేశనర చేశారు. మృణాల్ అద్భుతమైన నటనని ఇందులో చూస్తారు. ఈ సినిమా అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందడానికి కారణం నిర్మాత సుప్రియ. సునీల్, జాన్వి ఈ సినిమాని మరింత ముందుకు తీసుకెళుతున్నారు. ప్రేక్షకుల మనసుల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే పాత్రల్లో నటించడమే నా లక్ష్యం అని అన్నారు. మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. హృదయం పెట్టి పనిచేశా. 'సీతారామం' సినిమాని స్వప్నతో, ఇప్పుడు సుప్రియ... మహిళా నిర్మాతలతో కలిసి సినిమా చేయడం చాలా బాగుంది. శేష్ పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమాకోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 14ఏళ్ల కిందట కాలిఫోర్నియాలో శేష్ అన్నను కలిసినప్పుడు ఒక కథ గురించి మాట్లాడుకున్నాం. అక్కడ మొదలైన ప్రయాణం ఈ సినిమా వరకూ చేరింది. నేను ఈ దేశంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన మార్గ నిర్దేశకత్వరలోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# దురంధర్ కలెక్షన్ల పర్వం




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్‌లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu… EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.